# 30

# చాలా ఆలస్యముగా మారుమనస్సు పొందిన రాజు

## యూదా రాజైన మనష్షే

## (2 రాజులు 21:1-18)

మనష్షే దక్షిణ రాజ్యమైన యూదాకు రాజు, దేశ చరిత్రలో చివరి కాలంలో రాజైనాడు. అతడు క్రీ.పూ. 697-642 మధ్య పద్నాలుగవ యూదా రాజుగా పరిపాలించాడు.

ఉత్తర రాజ్యములోని రాజులందరూ కొద్దో, గొప్పో చెడ్డ రాజులే. ఉత్తర రాజ్యములో బయలు వాదాన్ని తుడచి వేసిన యెహూ కూడ విగ్రహారాధన అభ్యాసాన్ని కొనసాగించుటకు అనుమతించి పాపం చేశాడు. దీనికి విరుద్ధంగా, దక్షిణ రాజ్యపు రాజులలో చాలా మంది మంచి రాజులున్నారు. మంచి రాజులలో ఒకడు హిజ్కియా, ఇతడు క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దపు చివరి భాగములో పరిపాలించాడు. ఇతని పరిపాలనా కాలంలోనే అష్షూరీయుల ఉత్తర రాజ్యమును జయించి దాని ప్రజలను చెరపట్టకొని పోయారు. యూదా కూడ అష్షూరీయులు చేత బెదరింపబడినది కాని నాశనాన్ని తప్పించుకొన్నది.

హిజ్కియా మరణించిన తరువాత, అతని కుమారుడైన మనష్షే రాజయ్యాడు. హిజ్కియా కుమారుడు తన తండ్రి అడుగుజాడలలో నడచి నీతిగల రాజవుతాడని ఒకడు నిరీక్షించవచ్చును. అయితే, సంగతలా లేదు. మనష్షే ఒక చెడ్డ రాజు – వాస్తవానికి, దక్షిణ రాజ్యపు 330 సంవత్సరాలు చరిత్రలో ఇతడు బహు దుర్మార్గపు రాజు.

మనష్షే వృత్తాంతాన్ని మనం ఆలోచించక ముందు, నీతిగల తలిదండ్రులకు నీతిగల కుమారులుంటారని మనమనుకో కూడదు. యూదా మంచి రాజైన హిజ్కియాను, అతని తరువాత వచ్చిన బహు చెడ్డ రాజైన అతని కుమారుడైన మనష్షేను కలిగియుండటం ఆసక్తి కలిగిస్తుంది; అతని తరువాత వచ్చిన అతని కుమారుడైన యోషీయా చాలా మంచి రాజు. నీతిగాని, దుష్టత్వము గాని వారసత్వంగా వస్తాయని అనుకోకూడదు. నీవు నీతిమంతుడివిగా ఉంటే నీతిమంతులైన పిల్లలు ఉంటారన్న బరోసా లేదు, దుష్టత్వములో ఉంటె దుష్టులైన పిల్లలు పుడతారన్న గ్యారంటిలేదు. [1]

### మనష్షే వృత్తాంతము

**తొలి వృత్తాంతము**

మనష్షే యొక్క తొలి వృత్తాంతము సంపూర్ణమైన దుష్టత్వముతో తెలియజేయబడినది. అతని పాలన యొక్క వృత్తాంతము క్రింది విధంగా ప్రారంభమవుతుంది:

> మనష్షే యేలనారంభించినప్పుడు పండ్రెండేండ్లవాడై యెరూషలేములో ఏబదియయిదు

సంవత్సరములు ఏలెను; అతని తల్లి పేరు హెఫ్సిబా. అతడు యెహోవా దృష్టికి చెడుతనము జరగించుచు, ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనములు చేసినట్లు హేయక్రియలు చేయుచు వచ్చెను. తన తండ్రియైన హిజ్కియా పడగొట్టిన ఉన్నత స్థలములను అతడు తిరిగి కట్టించి ఇశ్రాయేలు రాజైన అహాబు చేసినట్లు దేవతా స్తంభములను చేయించి, నక్షత్రములకు మ్రొక్కి వాటిని పూజించుచుండెను. మరియు – నీ నామమును – ఉంచుదునని యెహోవా సెలవిచ్చిన యెరూషలేములో అతడు యెహోవా మందిరమందు బలిపీఠములను కట్టించెను. మరియు యెహోవా మందిరమును రెండు సాలలో ఆకాశ సమూహములకు అతడు బలిపీఠములను కట్టించెను. అతడు తన కుమారుని అగ్నిగుండము దాటించి, జ్యోతిష్యమును శకునములను వాడుకచేసి యక్షిణీగాండ్రతోను సోదెగాండ్రతోను సాంగత్యము చేసెను. ఈ ప్రకారము అతడు యెహోవా దృష్టికి బహుగా చడుతనము జరిగించుచు ఆయనకు కోపము పుట్టించెను. యెహోవా దావీదునకును అతని కుమారుడైన సొలొమోనుకును ఆజ్ఞ ఇచ్చి ఈ మందిరమున ఇశ్రాయేలు గోత్ర స్థానములలో నుండి నేను కోరుకొనిన యెరూషలేమునందు నా నామమును సదాకాలము ఉంచుదునని సెలవిచ్చిన యెహోవా మందిరమందు తాను చేయించిన అష్షేరా ప్రతిమను ఉంచెను (2 రాజులు 21:1–7).

ఈ వచనాలలో మనష్షే రాచిరకపు రెండు దశలు తెలుపబడ్డాయి.

*యోగ్యమైన రాజు.* మనష్షేను గురించి మనం గమనించే మొదటి వాస్తవం అతడు ఏభైఅయిదు సంవత్సరములు పరిపాలించాడు (2 రాజులు 21:1), ఉత్తర రాజ్యములో గాని లేక దక్షిణ రాజ్యములో గాని ఏ రాజు కంటే కూడ ఎక్కువ కాలం పరిపాలించాడు. ఈ వాస్తవాన్ని ఆధారం చేసుకొని, నిర్వాహణ కోణం నుండి, లేక సైన్యం కోణం నుండి మనష్షే యోగ్యమైన రాజని[2] మనం సాధారణంగా ముగింపునకు రావచ్చును.

*దుష్టుడైన రాజు.* భౌతిక లేక ప్రకృతి సంబంధమైన విజయం, ఆత్మీయ విజయంతో తప్పని సరిగా సమానము లేదు. మనష్షేను గూర్చి బైబిలు వివరణ మనకు హెచ్చరికగా ఉండాలి. నాయకుడు యోగ్యుడైనంత మాత్రమున తప్పనిసరిగా, మంచివాడు కావలసిన అవసరం లేదు. జర్మనీ పాలకుడుగా అధాల్ఫ్ హిట్లర్, రైళ్ళు సమయానికి నడిచెలా చేశాడని చెప్పబడినది. అయినప్పటికి, దేశాన్ని పరిపాలించుటలో అతని సామర్థ్యము, తన దుష్ట ప్రణాళికలను నెరవేర్చునట్లు అతనిని మరి భయంకరునిగా చేసింది. అలాగే, మనష్షే విషయంలో, అతని దీర్ఘపాలన మరియు పాలకుడుగా అతని స్పష్టమైన యోగ్యతకు బదులు అతడు దుర్మార్గుడైన రాజని మనం తెలుసుకొంటాము. వాస్తవానికి, అతడు, ఇశ్రాయేలీయులకు ముందు ఆ దేశములో నివసించిన కానానీయుల వలె చెడ్డవాడు లేక వారికంటె మిక్కిలి దుష్టుడు (2 రాజులు 21:2).

ఏ పాపాలను బట్టి మనష్షే అపరాధి అయ్యాడు? (1) అహాబు చేసినట్లు అతడు బయలునకు ఆరాధించాడు (21:3). (2) అతడు దేవుని మందిరములో అబద్ధపు దేవతలకు బలిపీఠాలు కట్టించాడు (21:3–7). (3) అతని కుమారుని అగ్ని గుండం దాటించాడు (21:6). (4) జ్యోతిష్యమును శకునమును వాడుక చేసి, యక్షిణీగాండ్రతోను సోదెగాండ్రతోను సాంగత్యము చేసెను (21:6). (5) దానికి జత అతడు నిరపరాధుల రక్తాన్నీ ఒలికించాడు – "యెరూషలేము ఈ చివరనుండి ఆ చివరకు" ఎంతో నిరపరాధ రక్తాన్ని ఒలికించాడు (21:16ఎ).

మనష్షే మరణించిన రెండు సంవత్సరముల తరువాత యోషీయా రాజైనప్పుడు, విడిచిపెట్టబడిన మందిరము బాగు చేయవలసిన అవసరం వచ్చింది. యూదా మతములో అనేక విషయాలను యోషీయా పునరుద్ధరింపవలసి యున్నది. ఎన్నో సంవత్సరాలనుండి అసలు పట్టించుకోనటువంటి సాంప్రదాయమైన పస్కా పండుగను అతడాచరించినట్లు మనకు చెప్పబడినది.

*మనష్షే పాపముల యొక్క ఫలితాలు.* మనష్షే దుష్టపాలన వలన కలిగిన ఫలితమేమిటి? రెండవ రాజుల గ్రంథకర్త దానినిలా చెబుతూ వెళుతున్నాడు:

> (అప్పుడు దేవుడు దావీదుతోను సలొమోనుతోను మాట్లాడి, ఆయన యిలా చెప్పాడు,) "మరియు – ఇశ్రాయేలీయులకు నేను ఆజ్ఞాపించినదంతటిని, నా సేవకుడగు మోషే వారికి వ్రాసి ఇచ్చిన ధర్మశాస్త్రమును వారు గైకొనిన యెడల వారి పితరులకు నేనిచ్చిన దేశములోనుండి వారి పాదములను ఇక తొలగి పోనియ్యనని" యెహోవా సెలవిచ్చిన మాట వారు వినక ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ యెహోవా లయము చేసిన జనముల జరిగించిన చెడుతనమును మించిన చెడుతనమ చేయునట్లు మనష్షే వారిని రేపెను.
>
> కాగా యెహోవా తన సేవకులైన ప్రవక్తల ద్వారా ఈలాగు సెలవిచ్చెను – "యూదా రాజైన మనష్షే ఈ హేయమైన కార్యములను చేసి, తనకు ముందున్న అమ్మోరీయులు మించిన చెడునడత కనుపరచి, తాను పెట్టుకొనిన విగ్రహాములవలన యూదవారు పాపము చేయుటకు కారకుడాయెను. కావున ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా – *వినువాని రెండు చెవులు గింగురుమనునంత కీడు యెరూషలేము మీదికిని యూదావారి మీదికిని రప్పించుచు నేను షోమ్రోనును కొలచిన నూలను, అహాబు కుటుంబికులను సరిచూచిన మట్టపు గుండును యెరూషలేముమీద సాగలాగుదును; ఒకడు పళ్లెమును తుడుచునప్పుడు దాని బోర్లించి తుడుచునట్లు నేను యెరూషలేమును తుడిచివేసెదను. మరియు నా స్వాస్థ్యములో శేషించినవారిని నేను త్రోసివేసి వారి శత్రువులచేతికి వారిని అప్పగించెదను.* వారు తమ పితరులు ఐగుప్తుదేశములోనుండి వచ్చిన నాటనుండి నేటివరకు నా దృష్టికి కీడుచేసి నాకు కోపము పుట్టించుచున్నారు గనుక వారు తమ శత్రువులందరిచేత దోచబడి నష్టము నొందుదురు."
>
> మరియు మనష్షే యెహోవా దృష్టికి చెడునడత నడిచి, యూదావారిని పాపములో దింపినదికాక యెరూషలేమును ఈ కొననుండి ఆ కొనవరకు రక్తముతో నిండునట్లు నిరపరాధుల రక్తమును బహుగా ఒలికించెను. మనష్షే చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసినదానినంతటిని గూర్చియు, అతడు చేసిన దోషమును గూర్చియు, యూదా రాజులు వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. మనష్షే తన పితరులతో కూడ నిద్రించి ఉజ్జా యొక్క తోటలో తన నగరు దగ్గర సమాధిచేయబడెను; అతని కుమారుడైన ఆమోను అతనికి మారుగా రాజాయెను (2 రాజులు 21:8–18; నొక్కి చెప్పుట నాది).

యరొబాము పాపముల ఫలితం (సుమారు యరొబాము జీవించిన రెండు వందల సంవత్సరములు తరువాత) ఉత్తర రాజ్యపు నాశనానికి నడిపించినట్లుగానే, మనష్షే పాపఫలితము (అతని పాలన తరువాత దాదాపు వంద సంవత్సరములుకు) దక్షిణ రాజ్యనాశనానికి నడిపించింది. యోషీయా మంచి రాజని రెండవ రాజులు మనకు చెబుతుంది; కాని అతని నీతికి బదులు, "మనష్షే యెహోవాకు పుట్టించిన కోపమును బట్టి ఆయన కోపాగ్ని ఇంకను చల్లారకుండ యూదా మీద మండుచునే యుండెను (2 రాజులు 23:26; చూడు యిర్మీయా 15:4). చివరకు మనష్షే పాపాలు యెరూషలేమును నాశనానికి

నడిపించాయి. ఇది లేఖనాలలో స్పష్టంగా పేర్కొనబడినది:

> మనష్షే చేసిన క్రియలన్నిటిని బట్టియు, అతడు నిరపరాధులను హతము చేయుటను బట్టియు, యూదావారు యెహోవా సముఖమునుండి పారద్రోలబడునట్లుగా ఆయన ఆజ్ఞవలన ఇది వారి మీదికి వచ్చెను. అతడు నిరపరాధుల రక్తముతో యెరూషలేమును నింపినందున అది క్షమించుటకు యెహోవాకు మనస్సు లేక పోయెను (2 రాజులు 24:3, 4).

**తరువాతి వృత్తాంతము**

ఆశ్చర్యంగా, మనష్షే దుష్టజీవితపు వృత్తాంతము కంటే అతని కథలో ఇంకా చాల ఎక్కువే ఉంది. జీవిత చిరకాలములో మనష్షే మారుమనస్సు పొందాడు:

> యెహోవా మనష్షేకును అతని జనులకును వర్తమానములు పంపినను వారు చెవియొగ్గకపోయిరి. కాబట్టి అష్షూరురాజుయొక్క సైన్యాధిపతులను వారి మీదికి రప్పించెను. మనష్షే తప్పించుకొని పోకుండ వారు అతని పట్టుకొని, గొలుసులతో బంధించి అతనిని బబులోనునకు తీసుకొనిపోయిరి. అతడు శ్రమలో ఉన్నప్పుడు తన దేవుడైన యెహోవాను బతిమాలుకొని, తన పితరుల దేవుని సన్నిధిని తన్నుతాను బహుగా తగ్గించుకొని ఆయనకు మొరలిడగా, అయన అతని విన్నపములను ఆలకించి యెరూషలేమునకు అతని రాజ్యములోనికి అతని తిరిగి తీసుకొని వచ్చినప్పుడు యెహోవా దేవుడైయున్నాడని మనష్షే తెలుసుకొనెను.
>
> ఇదియైన తరువాత అతడు దావీదు పట్టణమును బయట గిహోనుకు పడమరగా లోయయందు మత్స్యపు గుమ్మము వరకు ఓపెలు చుట్టును బహు ఎత్తుగల గోడను కట్టించెను. మరియు యూదా దేశములోని బలమైన పట్టణములన్నిటిలోను సేనాధిపతులను ఉంచెను. మరియు యెహోవా మందిరము నుండి అన్యుల దేవతలను విగ్రహమును తీసివేసి, యెరూషలేమునందును యెహోవా మందిర పర్వతము నందును తాను కట్టించిన బలిపీఠములన్నీటిని తీసి పట్టణము బయటికి వాటిని లాగించివేసెను. ఇదియుగాక అతడు యెహోవా బలిపీఠమును బాగుచేసి, దాని మీద సమాధాన బలులను కృతజ్ఞతార్పణలను అర్పించుచు – ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను సేవించుడని యూదా వారికి ఆజ్ఞ ఇచ్చెను (2 దినవృత్తాంతములు 33:10–16).[3]

కొన్ని వచనాల తరువాత, 2 దినవృత్తాంతములు, "అతడు చేసిన ప్రార్థనను గూర్చియు, అతని మనవి వినబడుటను గూర్చియు, *తాను గుణపడకముందు* ఉన్నత స్థలములను కట్టించి దేవతా స్తంభములను చెక్కిన విగ్రహములను అచ్చట నిలుపుటను గూర్చియు" (2 దినవృత్తాంతములు 33:19; నొక్కి చెప్పుట నాది).

మనష్షే ఏబదియైదు సంవత్సరముల పాలనలో అధిక భాగం పాపంలోనే గడిపాడు. అయినప్పటికి, చివరకు దేవుడతనిని బబులోను చెరకు తీసుకొని పోవుటకు అనుమతించాడు, మారుమనస్సుపొంది అతడు దేవుని వైపు తిరిగి, ప్రజలు అలా చేయాలని వారిని బలవంతపెట్టాడు. మనష్షేతో దేవుని వ్యవహారము, బైబిలు కాలములో దేవుడు తరచుగా వ్యక్తులు, దేశాలు మారుమనస్సు పొందునట్లు వారిని పవిత్ర పరచుచున్నట్లు మనకు గుర్తు చేస్తుంది.

మనష్షే మారుమనస్సునుండి, ఎంత దుర్మార్గుడైన మారుమనస్సు పొందవచ్చునని మనం చూడగలం. మనష్షే ఉదాహరణ మనమెందుకు ప్రజలకు లొంగిపోకూడదో వివరిస్తుంది.

వ్యక్తి చెడ్డవాడైనందున - లేక పూర్తిగా దుర్మార్గుడైనందున అతడిక నిరీక్షణ లేనివాడని మనమనుకొనరాదు. "చిరుతపులి తన మచ్చలు మార్చుకొనలేదు" అను సామెత చొప్పున "ప్రజలు ఇక మారరని" చెబుతుంటారు. చిరుతపులి తన మచ్చలు మార్చుకోలేక పోవచ్చును, కాని కొన్ని సార్లు ప్రజలు తమ మార్గాలను మార్చుకోగలరు. ఎంతకాలం మనం జీవించి యుంటామో, అంతకాలం మారుమనస్సు సాధ్యమే. వారి దుష్ట ప్రవర్తనవలన ఎవరిని మనం చేరలేమను కొంటామో, వారిని చేరుటకు ప్రయత్నించాలి.

## మన కొరకు పాఠాలు

### జీవితంలోని ఆకరి గడియలో మారుమనస్సు

జీవితములోని ఆఖరి గడియలో మారుమనస్సు పొందటం సాధ్యమే అని మనష్షే కథ మనకు బోధిస్తుంది. "చివరి గంటలో" కూడ ప్రజలు రక్షింపబడతారని యేసు సూచిస్తున్నాడు (మత్తయి 20:1-16). మనష్షే "చివరి గంటలో" మారుమనస్సు పొందాడని మనం చెప్పవచ్చును.

*"మారుమనస్సు పొందుటకు నేను వేచి ఉండాలా?"* బహుశ "చివరి గంటలో" ఒకడు మారుమనస్సు పొంది దేవునివైపు తిరుగుట అను వాస్తవం, ఒకడు చివరి సమయం వచ్చేదాకా సువార్తకు విధేయత చూపుట వాయిదా వేయాలనుకొనుటకు నడిపించకూడదు. "నేను చివరి సమయములో రక్షింపబడినట్లయితే, నా జీవితమంతా పాపకార్యాలతో సుఖించవచ్చు! అప్పుడు, చావబోయేముందు బాప్తిస్మం పొందుట ద్వారా మారుమనస్సు పొంది దేవునివైపు తిరుగుతాను అప్పుడు దేవుడు నన్ను రక్షిస్తాడు" అని కొందరును కొంటారు.[4] అలాంటి ఆలోచనలో తప్పేమిటి? ఒక సమస్య ఏమంటే, నీ వెంత కాలం జీవిస్తావో లేక యేసు ప్రభువు ఎప్పుడోస్తాడో నీకు తెలియదు. నీవు ఏ సమయంలోనైనా మరణించవచ్చును (లూకా 12:20లో; ధనవంతునిలాగా, చూడు యాకోబు 4:14), లేక నీవు మారుమనస్సు పొందక మునుపే యేసు తిరిగి రావచ్చును (1 థెస్సలొనీకయులకు 5:2). నీవు ఈ రోజే రక్షింపబడవలసిన అవసరం ఉంది (2 కొరింథీయులకు 6:1, 2).

*"మారుమనస్సు పొందుట ఎప్పుడూ చాలా ఆలస్యమా?"* పాపములో మునిగి పోయిన వారి కొరకు సందేశము; నీవు కూడ రక్షింపబడవచ్చును. అది ఎప్పటికి చాలా ఆలస్యం కాదు. అనేక మంది క్రైస్తవులు జైలుకు పంపబడిన వారితో వారు పని చేస్తారు. కొందరు కఠిన నెరస్తులు, చెడు జీవితం జీవించుటను గూర్చి తెలుసుకొనుటకు అనేక సంవత్సరాలు పరీక్షింపబడతారు. అయినప్పటికి, క్రైస్తవులు దేవుని గూర్చి బోధించి వారిని క్రీస్తు వైపు నడిపించుటకు ప్రయత్నిస్తారు, దీర్ఘకాలం పాపంలో ఉన్నవారు కూడ విశ్వసించినట్లయితే, మారుమనస్సు పొంది రక్షింపబడగలరు. అద్భుతమైన వాస్తవమేమిటంటే, జైలు పరిచర్యలలో పని చేస్తున్నవారు తరచుగా విజయం సాధిస్తారు. జైలులో ఉన్న కొందరు ధారుణమైన నేరస్తులు, మారుమనస్సు పొంది, రక్షింపబడి, నమ్మకమైన క్రైస్తవులయ్యారు. మరి కొందరు సువార్త ప్రకటించువారయ్యారు. అతి భయంకరులైన పాపులు కూడ మారుమనస్సు పొంది రక్షింపబడగలరు! ఎంత కాలం నీవు పాపపు బురదలో ఉన్నప్పటికి, నీవింకా దేవుని వైపు తిరిగి

రక్షణ పొందవచ్చును. వారెంత దూరం పోయినప్పటికి లేక ఎంత దూరంలో ఉన్నప్పటికి, తప్పిపోయినవారిని ఆహ్వానించు పనిలో దేవుడున్నాడు.

*"పాప ఫలితాల గురించేమిటి?"* మనష్షే అనుభవం మనకు నేర్పేదేమంటే, పాప ఫలితాలకు సంబంధించినంత వరకు, మారుమనస్సు చాలా ఆలస్యంగా వస్తుంది. మనష్షే విషయంలో, యూదా దేశమును నాశనము నుండి కాపాడటం చాలా ఆలస్యమయింది. మనష్షే మారుమనస్సు పొందాడు. ఒక వేళ అతడు పరలోకంలో ఉన్నాడెమో, అయితే, హాని అంతకుముందే జరిగిపోయింది. యూదా గతి ముద్రించబడినది. మనష్షే పాపమువలన రాజ్యము చివరిగా చెరలోనికి వెళ్లవలసి వచ్చినది.

పాప దోషమును తీసివేయుట, పాప ఫలితాన్ని తీసివేయదు. క్లోవిస్ చాప్పల్ దీనిని చక్కగా చెప్పాడు:

> మనం మారుమనస్సు పొందినప్పుడు, మారుమనస్సు మనకు రక్షణను తీసుకువస్తుంది, అయితే మారుమనస్సు చేయలేని పని ఒకటుంది. మన పాప ఫలితములనుండి అది మనలను రక్షించలేదు. జీవితపు పొలములోనికి వెళ్లి ఒక అర శతాబ్దం నీకు ధైర్యముంటే గురుగులను విత్తు, అప్పటికి కూడ నీవు మారుమనస్సుతో దేవుని యొద్దకు వచ్చినట్లయితే, దేవుడు నిన్ను క్షమిస్తాడు, అయితే దేవుడు చేయని లేక చేయలేని పని ఒకటుంది. నీవు విత్తిన గురుగులను ఆయన గోధములుగా మార్చలేడు.[5]

కాబట్టి నీవేమి చేస్తున్నావో, దానిని బట్టి నీవు చాలా జాగ్రత్తగా ఉండాలి. నీ పాపములు క్షమింపబడి యుండవచ్చును, కానీ నీ పాప ఫలితాలు వంద సంవత్సరాల వరకు ఉండవచ్చును! యువకులు, అవినీతి అలవాట్లు అనగా, మత్తు మందులు తీసుకొనుట లేక మధ్యపానము చేయుటలో పని కలిగియుండి, తమ అడవి యవలను పొందినప్పుడు,వారు రక్షింపబడవచ్చును; అయితే వారి పాపముల క్షమాపణ, వారి అవినీతి మరియు బాధ్యతా రహిత్య ప్రవర్తన వలన కలిగిన నష్టాన్ని తిరిగి మార్చలేదు. జీవిత ఆకరి గడియలో మార్పునొందిన స్త్రీ పురుషులు వారి రక్షణను ఆనందించటం నాకు తెలుసు, అయితే వారు తమ తొలి సంవత్సరములలో గడిపిన పాప జీవితమును గూర్చి పశ్చాత్తాపపడుతూ ఉండటం నాకు తెలుసు. వారు ముఖ్యంగా, వారి పిల్లలు యువకులుగా, బాధ్యత గలిగిన స్థితిలో ఉన్నప్పుడు వారిని సరైన మార్గములో నడిపించలేక పోయినందుకు చింతిస్తున్నారు. వారు, వారి వృద్ధాప్యములో క్రైస్తవులయిన తరువాత, వారి పిల్లలను క్రీస్తు నొద్దకు నడిపిస్తున్నప్పుడు, పిల్లలు పెద్దవారై తలిదండ్రుల మాట వినుటకు ఇష్టపడుటలేదు.

మనమందరము వినవలసిన సందేశం ఒకటుంది: "మోసపోకుడి, దేవుడు వెక్కిరించబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీయులకు 6:7). మనం పాపము యొక్క ఆత్మీయ ఫలితాలను – నిత్య నాశనాన్ని – కోయటం తప్పించుకోవచ్చును, అయితే మనమింకా, భౌతికంగా, మానసికముగా మరియు సాంఘీకంగా పాప ఫలితాన్ని కోయాలి. పాపపు ఆకర్షణకు "మోసపోవద్దు" పాపాన్ని తప్పించుకో. శోధనకు "కాదు/లేదు" అని చెప్పు, మరియు నీ పాపాలు క్షమింపబడిన తరువాత కూడ, నీ జీవితములో విషాదాన్ని ఇతరులకు బాధలను కలిగించనివ్వకుండ నీ పాపాలనుండి తప్పించుకొనుము.

*ముగింపు.* మనష్షే వృత్తాంతం చివరకు మారుమనస్సు పొందిన ఒక చెడ్డ రాజు కథ, అతని రాజ్యాన్ని రక్షించుటకు అతని మారుమనస్సు చాలా ఆలస్యంగా వచ్చింది.

మనష్షేనుండి నీవు నేర్చుకొనిన దాని ఫలతంగా నీవేమి చేయాలి? మొదట, మనష్షే చేసినట్లు పాపం చేయకుండుటకు నిర్ణయించుకో. రెండవది, నీవు పాపం చేస్తే మారుమనస్సు పొందు! నీ మార్గములను మార్చుకొనుటకు తిరస్కరించినట్లయితే, నీ పాపముల యొక్క ఫలితము నీకు విరుద్ధంగా బాధకలిగించటం నీ ఆత్మకు నిత్య నాశనాన్ని కలిగించటమే కాక నీ ద్వారా ప్రభావితులయ్యే వారిని బాధిస్తుంది.

---

సూచనలు

[1]తన తండ్రి నుండి కుమారుడే విధంగా వ్యత్యాసంగా ఉంటాడో ఉదహరణకు యెహెజ్కేలు 18:5–22 చూడు. [2]మనష్షే యోగ్యత అతడు అష్షూరు రాజులకు విధేయతతో సేవ చేయుట కలిగి ఉంది. మనష్షే పరిపాలనా కాలములో యూదా అష్షూరుకు పన్నుకట్టు రాజ్యముగా ఉన్నది. మనష్షే వారికి కప్పం చెల్లించాడు లేక సేవ చేశాడు అని అష్షూరు ఇద్దరు రాజుల గురించి చెప్పబడినది. ఒక వేళ అతడు వారికి పనికి వచ్చినందుననే, అష్షూరు పాలకులు అతనిని సింహాసనముపై ఉండనిచ్చారు. [3]మనష్షే బబులోనుకు ఎప్పుడు చెరతీసుకు పోబడ్డాడో ఎవరికి తెలియదు; అష్షూరు చరిత్ర దీనిని వ్రాసి యుంచలేదు. ఒక ఊహ ఏమంటే, అతని పాలన చివరలో, అష్షూరు నాయకులకు విరుద్ధంగా తిరుగుబాటులో పాల్గొన్నాడు. తిరుగుబాటు అణచబడినది (అప్పుడున్న అష్షూరీయుల ఆధీనంలో) మనష్షే బబులోనుకు తీసుకొని పోబడ్డాడు. చివరకు, అతడు విడుదల చేయబడి యూదాకు తిరిగి వచ్చాడు. [4]చివరి గంటలో కూలికి పిలువబడిన కూలి యొక్క ఉపమానములో, రక్షణ పొందుటకు క్రీస్తు ఆహ్వానమునకు ప్రతిస్పందనగా నిరంతరము తిరస్కరించుటకు సాకులు చెప్పుటకు ప్రయత్నించువారు, అలాగే, “చివరిగంట వరకు” ఎదురు చూసేవారు ఆ ఉపమానాన్ని తప్పుగా ఉపయోగిస్తున్నారు. చివర గంట పనివారు పనిచేయుటకు *మొదటిసారి* వారు ఆహ్వానింపబడినప్పుడు, వారు ఆ ఆహ్వానానికి ప్రతిస్పందించారు (మత్తయి 20:7). [5]Clovis Chappell, “A Good Man’s Hell - Manasseh,” *Sermons on Biblical Characters* (New York: Harper & Brothers, 1950), 176.